క్లుప్తంగా

పుట్ట పెద్దమ్మకు పూజలు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

బేతంచెర్ల: స్థానిక బనగానపల్లె రహదారిలో వెలసిన పుట్ట పెద్దమ్మకు ఆశాఢ మాసం పురస్కరించుకొని మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకుడు రామకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం ,కుంకుమార్చన,మహామంగళహారతి నిర్వహించారు. అలాగే అమ్మవారి శాలలో వాసవీ మాతకు,కొలుములపల్లె రహదారిలోని చౌడేశ్వరీ దేవి, సిమెంట్ నగర్‌లో వెలసిన సుంకులా పరమేశ్వరీదేవి భక్తులు ప్రత్యేకపూజలు చేశారు.

గంగమ్మకు పూజలు



గంగమ్మకు పూజలు నిర్వహించడానికి బయలు దేరిన రైతులు, మహిళలు

బేతంచెర్ల: ఖరీఫ్ ప్రారంభమైనా రెండువారలవుతున్నా సరైన వర్షం పడలేదు. దీంతో వరుణ దేవుని అనుగ్రహం కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు గంగమ్మకు మంగళవారం పూజలు నిర్వహించారు. బైటిపేట సమీపాన వెలసిన గంగమ్మ ఆలయం వరకు ఆయా కాలనీలకు చెందిన రైతులు, మహిళలు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించారు.

స్వచ్ఛంద సేవకు సన్మానం

బనగానపల్లె రూరల్: మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జేఎస్ఎస్ బ్రహ్మానంద ఆచారి ఇంటరేషనల్ గ్లోరీ అవార్డు అందుకున్నారు. సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని తెలంగాణ సర్వత్రిక భవన్‌లో మనం పౌండేషన్ సంస్థ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అందుకున్నట్లు ఆయన తెలిపారు.సంస్థ అధ్యక్షులు లాయర్ చక్రవర్తి, ప్రముఖ టీవీ, సినీ నటుడు రాజేంద్ర, హీరో సంపత్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందజేసి సన్మానించారని ఆచారి తెలిపారు.

బాలుడిని తల్లిదండ్రులకు అప్పగింత



మహేష్‌ను తండ్రికి అప్పగిస్తున్న సీఐ

డోన్ టౌన్ : తప్పి పోయిన బాలుడిని 24 గంటలు గడవక ముందే గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు డోన్ పోలీసులు. సీఐ శేషయ్య తెలిపిన వివరాల మేరకు కొండపేటకు చెందిన లక్ష్మన్న హైదరాబాద్‌లో గొండా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈయన భార్య, కుమారుడు మహేష్(11)తో కలిసి పట్టణంలో జీవనం సాగిస్తుంది. సోమవారం ఇంట్లో చెప్పకుండ హైదరాబాద్‌లో ఉన్న తండ్రిని చూడటానికి మహేష్ ట్రైన్‌లో వెళ్లాడు. సాయత్రం అయినా ఇంటికి రాకపోవడంతో మహేష్ తల్లి పట్టణ పోలీసులను ఆశ్రయించింది. స్పందించిన పోలీసులు మహేష్ జెడ్చర్ల వద్ద ఉన్నట్లు గుర్తించి మంగళవారం సాయత్రం సీఐ సమక్షంలో తండ్రికి అప్పజెప్పారు.

ఆరోగ్య కుటుంబానికి బాటలు వేసుకుందాం

ప్యాపిలి: కుటుంబ నియంత్రణ పాటించడం ద్వా రా ఆరోగ్య కుటుంబానికి బాటలు వేసుకుందా మని వైద్యాధికారి నితీశ్ కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం అన్నా రు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశ జనాభా 142 కోట్లకు చేరుకుందన్నారు.జనాభా నియంత్రణకు ప్రతి ఒక్క రూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది మనోహర్ రెడ్డి, రహినా బాను, కేశమ్మ, ప్రసన్న, లెక్చరర్లు శ్రీనివాసులు, రామకృష్ణ, వెంకటరమణ పాల్గొన్నారు.

అవుకు: జనాభా పెరిగిపోతున్నదని, కుటుంబ నియంత్రణ పాటించాలని ఉప్పలపాడు పీహెచ్‌సీ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం అవుకు పట్టణ పురవీధుల్లో ఆరోగ్య సిబ్బంది కుటుంబ నియంత్రణపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు మల్లీశ్వరి, వేణుగోపాలరాజు, దానమ్మ, తెరిసమ్మ, సీహెచ్‌సీ ఆఫీసర్స్ మహమ్మద్ సల్మాన్, జ్యోతి భాయి, ఎన్ఎంలు వెంకటేశ్వరమ్మ,దానమ్మ, మదారమ్మ పాల్గొన్నారు.

సమయ పాలనతో విజయం

డోన్ టౌన్ : క్రమ శిక్షణతో కూడిన లక్ష్య సాధన, సమయ పాలనతోనే విజయం వరిస్తుందని మోడల్ ప్రిన్స్‌పాల్ జాస్మిన్, మోటివేషన్ ట్రైనర్ సాయినాథ్ అన్నారు. స్థానిక మోడల్ స్కూల్లో మంగళవారం విద్యార్థులకు పర్సనాల్టీ డెవలప్ మెంట్ గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రకాంత్, శ్రీనివాస్, శిరీష, సువర్ణ, రత్న, వినిత, బీబీ, మాధవి, నోములమ్మ తదితరులు పాల్గొన్నారు.

వెల్లువెత్తిన నిరసనలు

- పవన్‌కల్యాణ్ దిష్టిబొమ్మ దహనం
- పంచాయతీ సర్కిల్ వరకు ర్యాలీ.. మానవహారం
- బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్



కోవెలకుంట్లలో మానవహారంగా ఏర్పడి వలంటీర్ల నిరసన

కోవెలకుంట్ల: గ్రామ వలంటీర్ వ్యవస్థపై జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం కోవెలకుంట్ల పట్టణంలో వలంటీర్లు నిరసనలు వెల్లువెత్తాయి. స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ సర్కిల్ వరకు నిరసన ర్యాలీ చేపట్టి అక్కడ మానవహారం నిర్వహించారు. పవన్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పవన్‌కల్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి,వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడుతో పవన్ లోపాయకారి ఒప్పందం కుదుర్చుకుని తొత్తుగా వ్యవహరిస్తూ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. చంద్రబాబు స్క్రిప్ట్‌తోనే ఇటీవల నిర్వహించిన ఏలూరు సభలో పవన్ వలంటీర్ వ్యవస్థపై దిగజారుడు వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు వర్తింప చేస్తున్న వలంటీర్ వ్యవస్థను ఇతర రాష్ట్రాలు కొనియాడుతున్నాయన్నారు. కరోనా సమయంలో వలంటీర్లు చేసిన సేవలను ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రశంసించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వలంటీర్లకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో ఆందోళనలు ఉధ్రుతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చిక్కేపల్లి ప్రసాదరెడ్డి, గద్దం వరప్రసాద రెడ్డి, గజ్జెలరెడ్డి, శ్రీనివాసనాయక్, సుబ్బయ్య, వలంటీర్ల ఎంఎల్ఓ రమేష్ పాల్గొన్నారు.



సంజామలలో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వలంటీర్లు



కొలిమిగుండ్ల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో పవన్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న వలంటీర్లు

పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం

సంజామల: వలంటరీ వ్యవస్థపై జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం మండల పరిధిలోని నొస్సం గ్రామంలో వలంటీర్లు నిరసన తెలిపారు. బస్టాండులో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పవన్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. బేషరతుగా పవన్ క్షమాపణ చెప్పాలని వలంటీర్లు డిమాండ్ చేశారు.

పవన్ వ్యాఖ్యలపై వలంటీర్ల కన్నెర్ర

కొలిమిగుండ్ల: జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వలంటీర్లపై చేసిన వాఖ్యలు వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని వలంటీర్లు కన్నెర్ర చేశారు. పవన్ తీరుకు నిరసనగా మంగళవారం మండల కేంద్రం కొలిమిగుండ్లలో వలంటీర్లు నిరసన తెలిపారు. స్టేట్ బ్యాంక్ సమీపం నుంచి ర్యాలీగా బస్టాండ్ సెంటర్‌కు చేరుకుని పవన్ కళ్యాన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పవన్ క్షమాపణ చెప్పకుంటే ఆందోళనలు ఉధ్రుతం చేస్తామని వలంటీర్ల హెచ్చరించారు. ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడు హోదాలో ఉంటూ ఇంత దిగజారి మాట్లాడం తగదని వలంటీర్లు హితువు పలికారు.

అవుకు: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం మండల పరిధిలోని రామాపురంలో వలంటీర్లు నిరసన తెలిపారు. బస్టాండ్ ఆవరణలో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామిన వలంటీర్లు హెచ్చరించారు.



అవుకులో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వలంటీర్లు

సిమెంట్ నగర్‌లో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ

బేతంచెర్ల: మండలంలోని సిమెంట్ నగర్ గ్రామంలో మంగళవారం వలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలను నిరసిస్తూ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం పవన్ కళ్యాన్ దిష్టి బొమ్మను ను దగ్ధం చేశారు. ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలని వైఎస్సార్ సీపీ నాయకలు యాకోబ్, నాగ శంకరయ్య, ఐజయ్య డిమాండ్ చేశారు.



సిమెంట్ నగర్ లో పవన్ కళ్యాన్ దిష్టిబొమ్మతో నిరసన తెలుపుతున్న వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు

వలంటీర్ల సేవలు — నిత్యావసర సరుకుల పంపిణీ

ఈ చిత్రంలో నిత్యావసర సరుకులు అందజేస్తున్న మహిళ బనగానపల్లె పట్టణంలోని పవర్ హౌస్ ఏరియా వలంటీర్ షేక్ రజియా. కరోనా గడ్డుకాలంలో ఈ వలంటీర్ చేసిన సేవలను ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారు ఆ ఏరియా ప్రజలు. క్వారంటైన్‌లో ఉన్న కరోనా బాధితులకు నిత్యం అందుబాటులో ఉంటూ మనోధైర్యాన్ని నింపింది. బయటకు రాలేనిపరిస్థితుల్లో వలంటీర్ షేక్‌రజియా స్వయంగా నిత్యావసర సరుకులు అందజేసి ఆదుకుంది. దాతలు, సన్నిహితులు సహకారంతో తన యాభై గృహాలకే కాకుండా మరో యాభై ఇళ్లకు నిత్యావసర సరుకులు అందజేసి అండగా నిలిచింది. ఇళ్లలో నుంచి బయటకు రాలేని బాధితుల ఇళ్ల వద్దకే వెళ్లి అవసరమైన మందులు అందజేయడంతోపాటు జాగ్రత్తలను వివరిస్తూ అండగా నిలిచిన తీరును ఆ ఏరియా ప్రజలు నేటికీ మరువలేదు.



కరోనా సమయంలో నిత్యావసర సరకులను పంపిణీ చేసిన వలంటీర్ షేక్‌రజీయా (ఫైల్)

వలంటీర్ అండగా నిలిచింది...

వలంటీర్ల సేవలు అద్భుతంగా ఉన్నాయి. ప్రత్యేకించి కరోనా సమయంలో వలంటీర్లు అందజేసిన సేవలకు వెలగట్టలేం. అయినవారు పట్టించుకోని పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి సేవలందించిన వలంటీర్ల సాయాన్ని ఎవ్వరూ మరిచిపోరు. మా ఏరియా వలంటీర్ షేక్ రజీయా ఆ సమయంలో కుటుంబ సభ్యురాలిగా సేవలందించింది. అప్పుడు నిత్యావసర సరుకులు అందజేసి ఆదుకుంది కూడా. డబ్బులు ఉన్నా నిష్ప్రయోజన పరిస్థితి. ఆమె అందజేసిన సరుకులు తమకు ఎంతో ఉపయోగపడ్డాయి. కరోనా బాధితులతోపాటు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి మనోధైర్యాన్ని నింపిన తీరు ఎప్పటికీ మరువం. వలంటీర్ల సేవలను తప్పుపడితే పాపం మూటగట్టుకున్నట్లే.

– ఎస్ హుస్సేన్‌బీ పవర్‌హౌస్ ఏరియా, బనగానపల్లె

రేపు మండల సర్వసభ్య సమావేశం

బనగానపల్లెరూరల్: బనగానపల్లె మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 13వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివరామయ్య మంగళవారం తెలిపారు. స్థానిక పొదుప భవనంలో మండల అధ్యక్షురాలు మానసవీణ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరవుతారన్నారు. మండల ఉపాధ్యక్షులు, అన్ని గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, మండల కో ఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు త ప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీఓ తెలిపారు.

కోలుకోలేక వ్యక్తి మృతి

బేతంచెర్ల: మండల పరిధిలోని రహిమానుపురంలో ఓ వ్యక్తి పాముకాటుకుగురై కోలుకోలేక మృతి చెందారు. హెడ్ కానిస్టేబుల్ చంద్ర శేఖరప్ప వివరాల మేరకు అనంతపురం జిల్లా, నార్లపల్లె మండలం, కూరగానిపల్లె కు చెందిన మల్లేష్ (55) వారం క్రితం రహిమాను పురం గ్రామానికి వచ్చాడు. బంధువు చీనితోటల్లో చెట్ల కత్తిరింపులు చేస్తుండగా సో మ వారం పాముకాటుకు గురయ్యాడు. కర్నూలుకు తర లించగా కోలుకోలేక మంగళవారం మరణించాడు. అన్న ఆదినారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

సంజామల: మండల పరిధిలోని రెడ్డిపల్లె గ్రామ సమీపాన కొండ ప్రాంతంలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ ప్రతాప్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అవుకు మండలం సుంకేసుల గ్రామానికి చెందిన కుమ్మతి వెంకట సుబ్బయ్య(41) కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. 8వ తేదీ రాత్రి బైక్‌పై ఇంటి నుంచి వెళ్లిపోయిన అతను మంగళవారం ఉదయం శవమై స్థానికులకు కనిపించాడు. స్థానికులు సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి మృతుడు కుమ్మతి వెంకటసుబ్బయ్యగా నిర్ధారించారు. అతనికి ముగ్గురు కూతుర్లు ఉన్నారు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రస్తా సౌకర్యం కల్పించండి

డోన్ టౌన్ : పట్టణంలోని శ్రీనివాస నగర్ నుంచి ఆటో నగర్, తారకరామనగర్ తదితర కాలనీలకు వెళ్లేందుకు రస్తా సౌకర్యం కల్పించాలని ఆయా కాలనీల ప్రజలు కోరారు. అడ్డుతొలగించిన ఉల్లి గడ్డల మౌలాలీ ఇంటి నుంచి రస్తా సౌకర్యం ఏర్పాటు చేయాలని స్థానికులు శంకర్‌గౌడ్, ఎల్లయ్య, నబీరసూల్, చిన్నదస్తగిరి, లక్ష్మిదేవి, కుల్సుంబీ, నారాయణమ్మ, భవాని తదితరులు మున్సిపల్ అధికారులను కోరారు.

ఆదర్శంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన

బేతంచెర్ల: ఆదర్శంగా, పారదర్శకంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగుతుందని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో దుర్గాపేట కాలనీల్లో నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు, నగర పంచాయతీ వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా దుర్గాపేటలో విద్యుత్ స్తంభాలు, సీసీ రోడ్లు, డ్రైనేజి కాల్వలు, తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని, ఇంటి నిర్మాణ బిల్లులు మంజూరు చేయించాలని విన్నవించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారు ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ మోడల్ నియోజవర్గంగా డోన్ తీర్చిదిద్దడమే లక్ష్యంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అభివృద్ధి పనులు నిధులు మంజూరు చేయిస్తున్నారన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సమన్యాయ పాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులుగూనినాగరాజు, శేఖరయ్య, భాస్కర్, నజీర్, రమేష్, శ్రీను, సుందర్ రావు, తిరుమలేశ్వర్ రెడ్డి, మల్లికార్జున, నిరంజన్, నాగరాజు, మధు సూధన్‌రెడ్డి, మురళీ, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న నగర పంచాయతీ చైర్మన్, ఎంపీపీ

ఈయూ ఆవిర్భావ దినోత్సవం

డోన్ టౌన్: ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ 72వ ఆవిర్భావ దినోత్సవాన్ని కార్మికులు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక డిపో ఆర్టీసీ డిపోలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మౌలాలీ,ఐవీఆర్ రెడ్డిల ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు గోపాల్,మేఘవర్ణుడు కేక్ కట్ చేసి కార్మికులకు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రమణారెడ్డి,ఏకే రావు, టీఎస్ రావు, నారాయణ, కామేష్, చంద్ర, రంగస్వామి, బాషా, వెంకటదాసు, నాగేంద్ర, ఐసీఎస్ రెడ్డి, శంకరప్ప, ఇమామ్ సాహెబ్, జాకీర్ పాల్గొన్నారు.

మద్యం దుకాణం తనిఖీ

సంజామల: మండల పరిధిలోని నొస్సంలోని మద్యం దుకాణాన్ని మంగళవారం ప్రోహిబిషన్, ఎక్సైజ్ సీఐ రామకృష్ణారెడ్డి తనిఖీ చేశారు. సీఐ మాట్లాడుతూ మద్యం అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. డిజిటల్ పేమెంటు అందుబాటులో ఉందని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

కోవెలకుంట్ల:సాంకేతిక సమస్యల మూలంగా ప్రభుత్వ పథకాలకు అందని అర్హులకు న్యాయం చేయాలన్నదే జగనన్న సురక్ష పథకం లక్ష్యమని ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గుళ్లదూర్తి గ్రామ సచివాలయ ఆవరణలో సదస్సు ఏర్పాటు చేశారు. సచివాలయ పరిధిలోని పొట్టిపాడు, గుళ్లదూర్తి గ్రామాల్లో అన్ని అర్హతలు ఉండి ఇప్పటి వరకు సంక్షేమ పథకాలు వర్తించని లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరా నాగార్జునరెడ్డి, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇట్టే కరుణాకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏదేని సాంకేతిక కారణంతో పథకాలు అందని లబ్ధిదారులకు ఆయా పథకాలు వచ్చేలా చేసేందుకే నెల రోజుల పాటు జగనన్న సురక్ష కార్యక్రమం కొనసాగుతోందన్నారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన పలువురికి కుల,ఆదాయ, పుట్టినతేదీ సర్టిఫికెట్లు, వన్‌బీ అడంగళ్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాధిక, తహసీల్దార్ పుష్పకుమారి, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, ఉపాధి పథక ఏపీఓ శ్రీవిద్య, వైఎస్సార్ క్రాంతిపథ ఏపీఎం గురుస్వామి, పంచాయతీరాజ్ ఏఈ చెంచయ్య,ఎంఈఓ వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న ఏపీ ఐడీసీ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి

సచివాలయ వ్యవస్థతో పాలన ప్రజలకు చేరువ

- జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి
- ప్రజలకు 1,036 ధ్రువీకరణ పత్రాల అందజేత



వృద్ధుడికి సర్టిఫికెట్ అందిస్తున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలతో ప్రజలకు పాలన మరింత చేరువైందని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తుమ్మలపెంట సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి జెడ్పీ చైర్మన్ హాజరయ్యారు. సర్పంచ్ బెస్త మహేశ్వరి, తహసీల్దార్ దోనీ ఆల్‌ఫ్రెడ్, ఎంపీడీఓ ప్రసాద్‌రెడ్డితో కలిసి 1,036 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ సాంకేతిక, ఇతర కారణాల మూలంగా సంక్షేమ పథకాలను అందని అర్హులను గుర్తించడంతోపాటు ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందజేసేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష క్యాంపులు చేపట్టిందన్నారు. గతంలో సచివాలయ వ్యవస్థ లేని సమయంలో పింఛన్లు,రేషన్ కార్డులు,కుల,ఆదాయ తదితర సర్టిఫికెట్ల కోసం మండల కేంద్రాలకు వెళ్లినా సకాలంలో పనులు జరగక ఎన్నో ఇబ్బందులు పడే వారని గుర్తు చేశారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థతో ప్రజల కష్టాలన్నీ తీరిపోయి సేవలన్నీ ఇంటి వద్దకు అందుతున్నాయని పేర్కొన్నారు. జలజీవన్ మిషన్ కింద తాగునీటి కోసం రూ.93 లక్షలు,జగనన్న కాలనీలో రూ.60 లక్షల నిధులు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తోట మల్లేశ్వరరెడ్డి, బాలస్వామిరెడ్డి, యాతం పెద్దిరెడ్డి, లక్ష్మిరెడ్డి, ఆంజనేయులు, మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు లాయర్ మహేశ్వరరెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లాయర్ మహేశ్వరరెడ్డి, మండల ఉపా ధ్యక్షుడు కృష్ణారెడ్డి, పంచాయితీ కార్యదర్శి భార్గవి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

బనగానపల్లెరూరల్: ప్రజా సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష పథకం చక్కటి అవకాశమని జిల్లా పరిశ్రమలశాఖ మేనేజర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పొదుపు భవనంలో బనగానపల్లె పట్టణంలోని గ్రామ సచివాలయం–1, 5లలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందనివారిని గుర్తించి న్యాయం చేసేందుకు చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 1600 మంది లబ్ధిదారులకు 11 రకాల సేవలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను ఎంపీడీఓ శివరామయ్య, సర్పంచ్ ఈసారి యల్లమ్మతో కలిసిన ఆయన లబ్ధిదారులకు ఉచితం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మాజీ ఎంపీటీసీ సభ్యుడు అబ్దుల్‌ఫైజ్, గ్రామ పంచాయతీ ఈఓ ఖలీల్, పంచాయతీ కార్యదర్శులు గురుప్రసాద్, మహేశ్వరి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి

డోన్ : అర్హులందరికీ సక్షేమ పథకాలు అందజేయడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని యు.కొత్తపల్లె, దొరపల్లె గ్రామాల్లో మంగళవారం ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ విద్యా సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి వారు హాజరయ్యారు. వివిధ ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అధికారులతో కలిసి వారు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజ్‌కుమార్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రామచంద్రుడు, ఈఓఆర్డీ వరప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ సుధీర్, డిప్యూటీ తహసీల్దార్ మధు, కొత్తపల్లె, దొరపల్లె సర్పంచ్‌లు వై.విద్య, గంగాదేవి, ఎంపీటీసీ జానకి రాముడు, వైస్ ఎంపీపీ సుభద్ర, మండల కోఆప్షన్ సభ్యుడు హుస్సేన్, ఉప సర్పంచ్ సిద్దయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు చిరంజీవి, మధు, సుధాకర్, రామంజి, రంగడు, నాగన్న శ్రీనివాసులు, రాజేంద్రప్రసాద్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అవుకు: మండలం రామాపురం–1 గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తహసీల్దార్ శ్రీనివాసులు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటేశ్వర్లు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన 250 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ నరేంద్ర కుమార్, ఈఓఆర్డీ రామక్రిష్ణవేణి, ఏపీఓ అనీఫా, సర్పంచ్ కొమ్ము చౌడమ్మ, ఎంపీటీసీ వెంకటసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు రామారావు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంజామల: కమలపురి గ్రామ సచివాలయ ఆవరణలో మంగళవారం ఎంపీడీఓ నాగకుమార్ జగన న్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కమలాపూరి, వసంతాపురం సర్పంచ్‌లు విజయమ్మ, ఏరాశి రామసుబ్బమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు తులసిరెడ్డి, సత్యమయ్య శివరాంరెడ్డి తదితరులతో కలి సి ఎంపీ డీఓ 164 మందికి వివిధ ధ్రువీకర ణ పత్రాలను అందజేశారు.



అవుకులో ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న అధికారులు



సంజామలలో...



బేతంచెర్లలో...

పేదలందరికీ సంక్షేమ పథకాలు

బేతంచెర్ల: గ్రామ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేయడానికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, జెడ్పీటీసీ శివలక్ష్మి, ఉర్దూ అకాడమీ సభ్యులు మూర్తుజావలి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముద్దవరంలో సర్పంచ్ తిమ్మయ్య, ఎంపీడీఓ వెంగన్న, కొలుములపల్లె గ్రామంలో సర్పంచ్ చిన్న మద్దమ్మ, తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయడమే కాకుండా గ్రామ స్థాయిలో మండల అధికారుల సమక్షంలో ప్రజల సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం లింగమయ్య, ఈఓఆర్డీ ఈశ్వరన్న, ఎంపీటీసీ మరియమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబుల్ రెడ్డి, బుగ్గన కుమార్ రెడ్డి, గూని నాగరాజు, తిరుమలేశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి, తిమ్మయ్య, ఎద్దులన్న, సుదర్శన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మునిస్వామి పాల్గొన్నారు.

విద్య, ఉద్యోగాల్లో రాణించాలి

కొలిమిగుండ్ల: పిల్లలను బడికి పంపి విద్య, ఉద్యోగ రంగాల్లో పిల్లలు రాణించేలా రజకులు కృషి చేయాలని రజక ఐక్య సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు వేంపెంట రాంబాబు అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని పెద్ద వెంతుర్లలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆల్వకొండ మద్దిలేటి ఆధ్వర్యంలో 'చాకిరేవు వద్దు..చదువుకుందాం రా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని హక్కుల కోసం పోరాటం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మధు, ఓబులేసు, తిమ్మయ్య, పెద్ద కృష్ణ, జేసీ మద్దిలేటి, గురుబాబు, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవలతోనే సమాజంలో గుర్తింపు

బేతంచెర్ల: సమాజానికి మనం బాధ్యతగా అందించే సేవలతోనే గుర్తింపు లభిస్తుందని ఎస్ఐ శివ శంకర్ నాయక్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించే హెడ్‌కానిస్టేబుల్ బాలజీసింగ్, చంద్రశేఖర్, కానిస్టేబుల్ నాగరాజు, షాహీనా, మహిళా పోలీసులు బదిలీ కావడంతో ఏఎస్ఐ లింగమయ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసులు తిరుపాల్ నాయక్, సురేష్, ఖరీం, మద్దిలేటి, గురుబాబు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డోన్ టౌన్ : పట్టణంలోని తారకరామనగర్ నుంచి కంభాలపాడు సర్కిల్ జాతీయ రహదారి వరకు ఉన్న పాత కరెంటు స్తంభాలను తీసివేసి కొత్తవాటిని ఏర్పాటు చేస్తున్నందున బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నాగేశ్వర రెడ్డి తెలిపారు. తారకరామనగర్‌లో ఉదయం 10 నుంచి సాయిత్రం 5గంటల వరకు కరెంటు ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు.